1986 అక్టోబరు 11వ తేదీ సాయంత్రం శ్రీఘుండికోట సుబ్రహ్మణ్యశాస్త్రిగారి ప్రశంస

711108601E

యుగయుగాలనుండి, తరతరాలనుండి కోటానుకోట్ల కంఠాలతో కీర్తించబడిన భారతీయ సంస్కృతి అందులోని వేదప్రమాణము కాలప్రభావముచేత మానవుని మనఃప్రభావము చేత దినదినము తరిగి పోవుచున్నది.

ఈనాడు వేద, వేదాంత శాస్త్రార్థములను చక్కగా సామాన్యప్రజలకు అర్థమగునట్లు బోధించు వ్యక్తులు కరువైపోయినారు. ఈనాడు వేదములను సముద్ధరించలేక పోయిన యెడల భవిష్యత్తులో భారతదేశ స్థితిగతులు ఏవిధముగా మారునో కదా! వేదప్రమాణములు నశించిన భారతీయ కీర్తియు నశించిపోవును. భారతీయ ప్రాణము ప్రమాణము వేదములపైనే ఆధారపడి యున్నవి. కనుక తిరిగి వేదములను పునరుద్ధరించు నిమిత్తము సత్యసాయి సంస్థలు అనేక విధములైన ప్రయత్నములకు సంసిద్ధమై యున్నవి.

ఘుండికోట సుబ్రహ్మణ్యశాస్త్రి శతవర్షములు జీవించిన వేదపండు వేద, వేదాంత, వేదార్థములను గుర్తించిన మహాపండితుడు. విజయనగర సంస్థానమందు తన పాండిత్యమును ప్రకటించి గొప్ప కీర్తి సాధించినవాడు. ఆంధ్రదేశములో సాటిలేని మేటి. అతడు కేవలము వేదప్రమాణములతోనేకాక, భక్తిప్రపత్తులయందు కూడ తన జీవితమును పూర్ణము గావించిన వ్యక్తి. అతనికి స్వామిపై మక్కువ ఎక్కువ. అతని విశ్వాసమెట్టిదనగా, సర్వవేదసారమును గుర్తించి మహాపండితుడై సత్యసాయి సర్వదేవతా స్వరూపుడనే సత్యాన్ని గుర్తించి తన అంత్య జీవితమును స్వామి సన్నిధియందే గడపుతూ వచ్చాడు. ప్రశాంతినిలయములో శతవర్షములు నింపుకున్నాడు.

అతని జ్ఞాపకార్థం వేదశాస్త్ర అభివృద్ధి నిమిత్తమై శ్రీసత్యసాయి ఘుండికోట సుబ్రహ్మణ్యశాస్త్రి వేదశాస్త్ర పరిషద్ ను నేడు ప్రారంభించుచున్నాను.

అతడు ఎంతకాలమైనప్పటికి అమరుడనే చెప్పవచ్చును. అనంతమైన, అమృతమైన హృదయము కలవాడు కనుక అమరత్వానికతనికి అధికారమున్నది. అందుచే అతని ఆదర్శములను, సద్గుణములను వేదార్థములను విరివిగా చాటవలయును. వేదప్రమాణములను ప్రధాన ఆధారముగా భారతీయులు అనుసరించి, వేదసంస్కృతిని పునరుద్ధరింప జేసిన, తిరిగి మన భారతదేశము ప్రాచీన వైభవముతో రూపొందునని ఆశిస్తూ ఆశీర్వదిస్తున్నాను.

1986 అక్టోబరు 11వ తేదీ సాయంత్రం శ్రీుండికోట సుబ్రహ్మణ్యశాస్రిగారి ప్రశంస